**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 28 మార్చి, 2022.

## ధరల పెంపుదలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 4న రాష్ట్రవ్యాపిత నిరసనలు

ధరల పెంపుదలకు నిరసనగా ఏప్రిల్ 4న రాష్ట్రవ్యాపితంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది. ఈ పిలుపును జయప్రదం చేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నది.

గత ఆరు రోజుల్లో ఐదుసార్లు పెట్రోల్, డీజిల్ ధరలు భగ్గుమన్నాయి. ఒక్కో లీటర్‌కు ఇప్పుడు రూ. 3.75లు అదనంగా భారం పడుతోంది. దీంతోపాటు మంచినూనె, వంటగ్యాస్, ఇతర పెట్రోలియం ఉత్పత్తుల ధరలు కూడా పెరిగాయి. ఇప్పటికే ఆకాశాన్నంటుతున్న అన్ని నిత్యావసరాల ధరలు, పెరుగుతున్న నిరుద్యోగం, పేదరికం, ఆకలితో నానా అవస్థలు పడుతున్న ప్రజల జీవనోపాధిపై ఇది గోరుచుట్టుపై రోకటిపోటు లాంటిది.

కావున పెట్రోలియం ఉత్పత్తులపై భారీగా విధించిన సెస్/ సర్ ఛార్జీలను తక్షణమే రద్దు చేయాలని, వాటి ద్వారా ఇప్పటికే కేంద్రం అసాధారణ స్థాయిలో ఆర్జించిన ఆదాయాన్ని వినియోగించి ధరలు తగ్గించి, ప్రజలకు ఊరట కల్పించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

ఈ భారాల పెరుగుదలకు నిరసనగా ఏప్రిల్ 4వ తేదీన నిరసనలు చేపట్టాలని పార్టీ అన్ని శాఖలకు సిపిఐ(యం) పిలుపునిస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి